

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శుక్రవారం 30 మే 2025




## యోగా మన దైనందిన జీవితంలో

# ఒక భాగం కావాలి

**యోగాతో సంపూర్ణ ఆరోగ్యం**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో / తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

యోగా అన్నది మన దైనందిన జీవితంలో ఒక భాగం కావాలని, యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎంఎల్ఏ ఆరణి శ్రీనివాసులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శనశాలలో యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్ర-2025 శిక్షణా కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, జూక్యూరేటర్ సెల్వం, డిఎఫ్ఓ వివేక్, యోగాంధ్ర శిక్షణ కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు చేసారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నెల రోజులు నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని



మిగతా 2లో

## తిరుపతిని కబళిస్తున్న

# ప్లాస్టిక్ భూతం

**పైసలిస్తే ప్లాస్టిక్ కవర్లు వాడు కోవచ్చు**

**విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్ల వినియోగం**

**అవగాహన కల్పించడంలో మునిసిపల్ అధికారులు విఫలం**

**నియంత్రించలేని మునిసిపల్ అధికారులు**

**తూతూ.. మంత్రంగా దుకాణాల చెకింగ్**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణానికి ప్రతిబంధకంగా మారాయి. విచ్చలవిడిగా వినియోగిస్తున్న ప్లాస్టిక్ కవర్లు మానవాళి మనుగడను ప్రశ్నిస్తున్నాయి. ప్రజల ప్రాణాలకు హానికరమైన ప్లాస్టిక్ వినియో గాన్ని పూర్తిగా నిషేధించాలని ఉన్నతధికారులు సమావేశాల్లో పలుమార్లు తీర్మానాలు చేసినా సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ వాడకం మాత్రం విచ్చలవిడిగా కొనసాగుతుంది. ప్రతి నెల మూడో శనివారం స్వచ్ఛాంధ్ర స్వచ్ఛ దివస్ రోజు మాత్రమే స్వచ్ఛభారత్.. ప్లాస్టిక్ నిషేదంపై అవగాహన ర్యాలీలు, నిర్వహిస్తున్న అధికారులు, యంత్రాంగం ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించడానికి అవసరమైన కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం లేదు. డ్వాక్రా మహిళల ద్వారా మెప్మా మార్ట్ ద్వారా ప్రజలకు అందుబాలోకి తెచ్చి ఓ వైపు ప్లాస్టిక్ నిషేధంతో పాటు మరోవైపు డ్వాక్రా మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో గతంలో తీసుకున్న నిర్ణయాలను యంత్రాంగం నేటికీ అమలు చేయడం లేదు. తిరుపతి నియోజకవర్గ పరిధిలోని ఇళ్ల మధ్య ఉన్న మురుగునీటి నిల్వల్లో ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్ పేరుకుపోతున్నాయి. పలు దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలు జోరుగానే సాగుతున్నాయి. గతంలో అధికారులు

మిగతా 8లో

# గృహ నిర్మాణాలను వేగవంతం చేయండి

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**

ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఫీల్డ్ విజిట్ చేసి యాక్టివ్ బెనిఫిషియారీలతో మాట్లాడి గృహ నిర్మాణాలు వెంటనే పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో గృహ నిర్మాణాల పురోగతి పై గృహ నిర్మాణ సంస్థ పీడీ, ఈఈలు, డీఈలు, ఈఎలతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పిల్డ్ విజిట్ చేసియాక్టివ్ బెనిఫిషియారీలతో మాట్లాడి గృహ నిర్మాణాలు వెంటనే పూర్తి చేసుకునేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని, లబ్ధిదారులకు అవగాహన కల్పించేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లుకు గృహనిర్మాణ సంస్థ అధికారులు ఆదేశాలు ఇవ్వాలన్నారు. సంక్రాంగా విధులు నిర్వహించాని ఇంజనీరింగ్ అసిస్టెంట్లుకు సోకాస్ నోటీసులు ఇవ్వాలని పీడీని ఆదేశించారు. గృహ నిర్మాణ లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ, ఋణాల మంజూరుపై అవగాహన కల్పించి వెంటనే గృహ నిర్మాణాలు ప్రారంభించి పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లతో సమన్వయం చేసుకొని గృహనిర్మాణ సంస్థ అధికారు పనిచేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణాల లబ్ధిదారులకు ఇసుక కొరతలేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణాలు పూర్తయిన గృహాలకు సంబంధించి ఎఫ్‌టిఓ జనరేట్ చేసిన బిల్లుల చెల్లింపు పూర్తి చేయాలని పీడీని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గృహనిర్మాణ సంస్థ ఇంచార్జి పీడీ గోపాల్‌నాయక్, ఈఈలు, డిఈలు, ఏఈలు, పాల్గొన్నారు.



# ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో గురువారం ఉదయం కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. బ్రహ్మోత్సవాలు ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఉదయం 6.45 గంటలకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో భాగంగా గోవిందరాజస్వామి వారి సన్నిధితో పాటు ఆలయ ప్రాంగణం లోని ఇతర ఆలయాల గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి,

మిగతా 2లో



# యువజంట ఆత్మహత్య

**మృతులు కుప్పరెడ్డిపాలెం గ్రామానికి చెందిన జమ్మల మణి, శిరీషగా గుర్తింపు**

**గత కొంత కాలంగా వివేహేతర సంబందం ఉన్నట్లు సమాచారం**

**శిరీష ఉరి వేసుకొని ఉండగా, మణి కత్తితో గొంతు కోసుకొని ఆత్మహత్య**

**లాడ్జి వద్దకు చేరుకుని కుటుంబ సభ్యుల సమక్షంలో గది తలుపులు పగలగొట్టి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రి తరలించిన పోలీసులు**

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ చెంచు బాబు**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేటలోని అమరావతి లాడ్జిలో జంట ఆత్మహత్యకు పాల్పడింది. ఆత్మహత్యకు పాల్పడిన మణి కత్తితో పీక కోసుకొని మృతి చెందగా శిరీష

మిగతా 2లో



## శివయ్య సేవలో చిలకలూరిపేట ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం నకు చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు కుటుంబ సభ్యులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారిని దేవస్థానం అధికారులు స్వాగతం పలికి జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రత్యేక దర్శనం చేయించారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుభాకాంక్షలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన ముఖ్యమంత్రి చంద్రబాబుకు మాజీ ఎమ్మెల్యేలు ఎస్.వి నాయుడు, ముని రామయ్య, శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కడపలో జరుగుతున్న మూడో రోజు మహానాడు కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యేలు ఎస్.వి నాయుడు, ముని రామయ్య ఆధ్వర్యంలో నాలుగు నియోజకవర్గాలు నుంచి భారీ అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు, మహానాడు కార్యక్రమానికి బయలుదేరారు. నాలుగు నియోజకవర్గాల మండల నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



## మహానాడుకు వెళ్లిన టీడీపీ నాయకులు

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని రాగిమానుపెంట, వెలుతురు చేను పంచాయతీల నుంచి సుమారు 62 మంది తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు కలిసి కడప మహానాడుకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమానికి మాజీ సింగల్‌విండో చైర్మన్ నాగరాజు నాయుడు యూనిట్ ఇంచార్జ్ బాలకృష్ణ నాయుడు బూత్ ఇంచార్జ్ రమేష్‌బాబు బివిల్ కండిగా టీడీపీ యువ నాయకుడు సుధాకర్ నాయుడు వెలుతురు చేను రవి జనసేన నాయకుడు వెంకటేష్ ఎక్స్ ఎంపిటిసి మునిరత్నం తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## పోరాటయోధుడు జక్కా వెంకయ్య

**గూడూరు, మేజర్‌న్యూస్:** సిపిఎం పార్టీ కార్యాలయంలో జక్కా వెంకయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ నెల్లూరు జిల్లా భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఉద్యమ నిర్మాత, సారా, అక్షరాస్యత, ఉద్యమాల్లో ముందుండి నడిపించిన పోరాట యోధుడు జక్కా వెంకయ్య అని కొనియాడారు. నేటి యువతకు ఆయన ఆశయాలు, పోరాటాలు ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి.శివకుమార్, సీనియర్ నాయకులు టి.వెంకటరామిరెడ్డి, సి.ఐ.టి.యు పట్టణ అధ్యక్షులు బి.వి.రమణయ్య, మున్సిపల్ సంఘం కార్యదర్శి ధారా. కోటేశ్వరరావు, పామంజి మణి, కెవిపిఎస్ ప్రసాద్, ఆర్.శ్రీనివాసులు, గండికోట మధు, వెంకటప్పయ్య, వై.సుబ్రహ్మణ్యం, ఆర్.మనోహర్, వై.నాగరాజు, ఎస్.కె.మహబూబ్ బాషా, మౌలా, భాస్కర్ రెడ్డి, జి.మని, జి.వెంకటేశ్వర్లు, ఎస్కే.చాన్ బాషా, బి.చంద్రయ్య పాల్గొన్నారు.



## సమయపాలన పాటించని సచివాలయ సిబ్బంది

**గూడూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని పోటుపాళెం సచివాలయంలో సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గూడూరు మండలం పోటుపాలెం గ్రామ సచివాలయంలో మధ్యాహ్నం రెండు వరకు సిబ్బంది ఎవరూ అందుబాటులో లేక పోవడం విశేషం. అర్జీదారులు సిబ్బంది ఎవరూ లేక పోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విఆర్ఓ అటు వచ్చి అటు వెళ్లి పోవడం అదేమంటే కార్యాలయంలోనే ఎక్కువ సమయం గడుపుతారని ఆరోపిస్తున్నారు. కొత్తగా రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని సచివాలయం బయట లబ్దిదారులు పడిగాపులు కాస్తున్నారు. అధికారులు సిబ్బంది హాజరుకు ఎఫ్ఆర్‌సి అమలు చేస్తున్న రకరకాలుగా అడ్డదారుల్లో దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇకనైనా అధికారులు పోటుపాళెం సచివాలయంలో సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలుత తీసుకోవలసి ఉంది.



## బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలిన కార్యకర్తలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** కడపలో నిర్వహించిన పార్టీ మహానాడు మహాసభకు శాసన సభ్యులు పాశిం సునీల్‌కుమార్ పిలుపు మేరకు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. గురువారం మధ్యాహ్నం నిర్వహించిన బహిరంగ సభకు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల నుంచి ఆయా ప్రాంతాల నాయకుల ఆధ్వర్యంలో బస్సులు, ఇతర వాహనాల్లో నియోజకవర్గం నుండి 5000 వేల మందిపైగా పార్టీ కుటుంబ సభ్యులు అందరూ భారీగా బయలుదేరి వెళ్లారు. పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్‌టి రామారావు జ్ఞాపకార్థం 3 రోజుల పాటు నిర్వహించే మహానాడులో చివరి రోజు నిర్వహించిన భారీ బహిరంగ సభకు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం. నియోజకవర్గం నుండి బహిరంగ సభకు హాజరు అయినా కుటుంబ సభ్యులు శాసన సభ్యులు పాశింతో కలసి సభలో పాల్గొన్నారు.



## గ్రామంలో వైభవంగా గంగమ్మ జాతర

**అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన పులివర్తి సుధా రెడ్డి**

**పులివర్తి సుధా రెడ్డికి ఘనస్వాగతం పలికిన మహిళలు, కూటమి నాయకులు, కార్యకర్తలు**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలం నడవలూరు గ్రామంలో వైభవంగా గంగమ్మ జాతరను గ్రామ ప్రజలు గురువారం వేడుకగా నిర్వహించారు. జాతర సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి పట్టు వస్త్రాలతో ఊరేగింపుగా గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. ముందుగా నడవలూరు గ్రామంకు విచ్చేసిన పులివర్తి సుధా రెడ్డికి ఘనంగా స్వాగతం పలికిన కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు. పులివర్తి సుధా రెడ్డికి మహిళలు హారతులు పట్టి తిలకం దిద్ది శాలువతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం నడవలూరు గంగమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. గంగమ్మ జాతరకు తరలివచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించిన పులివర్తి సుధారెడ్డి. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు జనార్ధన్‌చౌదరి, నడవలూరు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సాయిరెడ్డి, కమలాకర్ రెడ్డి, కిషోర్ రెడ్డి, వేదాంత రెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్షలో దామోదరం రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశంనకు శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హాజరైన తలపా దామోదరం రెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా బలపడటానికి అనుసరించాల్సినటువంటి కార్యాచరణ. ప్రణాళికలను రూపొందించడంలో భాగంగా తిరుపతి కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు జిల్లా కార్యవర్గం, నియోజకవర్గం సమన్వయ కర్తలు మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులకు సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేయడం జరిగింది. డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర కలిగినటువంటి పార్టీ మన కాంగ్రెస్ పార్టీ అని, పేదలు. బడుగు బలహీన వర్గాల వారు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు తెలియజేశారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు శక్తి వంచన లేకుండా కష్టపడతామని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా అనుబంధ కమిటీలను పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డా రెడ్డి రాంభూపాల్ రెడ్డి, తమటం వెంకట నరసింహులు, చిట్టి బాబు, వెంకటా చలపతి, కలిందర్, దాసరి రత్నం, రాహుల్, సురేందర్ రెడ్డి, దేవదానం పాల్గొన్నారు.



## ఉగ్రవాద నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపట్టాలి




**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** ఉగ్రవాద నిర్మూలనకు పటిష్టమైన చర్యలు చేపట్టి మతసామరస్యం దేశ సమగ్రత కాపాడాలని సిపిఎం డిమాండ్ చేసింది. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం సమైక్యత యాత్రలలో భాగంగా గూడూరు పట్టణంలో సమైక్యతా యాత్ర పట్టణ వీధుల్లో దుకాణదారులకు, ప్రయాణికులకు, ప్రజలకు, కరపత్రాలను అందజేస్తూ కొనసాగింది. ఈ ప్రదర్శనలో ఉగ్రవాదులు, మతోన్మాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, నాయకులు రమణయ్య, టి.వెంకటరామిరెడ్డి, పామంజి మణి, ఏ.ప్రసాద్, గండికోట మధు, ధారా. కోటేశ్వరరావు, ఎస్కే. మహబూబ్ బాషా, వై.సుబ్రహ్మణ్యం, ఆర్.శ్రీనివాసులు, బి.నారాయణ, వెంకటప్పయ్య, బి.చంద్రయ్య పాల్గొన్నారు.

## ఉప్పొంగిన అభిమానం.. మహానాడుకు పెద్ద ఎత్తున తరలిన తెదేపా గణం

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీపై ఉప్పొంగిన అభిమానంతో కడప మహానాడుకు గురువారం పెద్ద ఎత్తున చిట్టమూరు నుండి తెదేపా శ్రేణులు తరలి వెళ్లారు. స్థానిక శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ఆధ్వర్యంలో ఆరూరు నుండి స్థానిక ఎంపీటీసీ ఆరూరు భార్గవి, గిరినాయుడు, ఈశ్వరవాక, ఎల్లసిరి నుండి మారంరెడ్డి జనార్ధన్‌రెడ్డి, కాపులూరు చెంచు రామయ్య ఆచారి సారధ్యంలో పెద్ద ఎత్తున మహానాడుకు తరలి వెళ్లారు. మహానాడులో మూడో రోజు నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు తేదేపా శ్రేణులు మండలంలోని ఆయా గ్రామాల నుండి పెద్ద ఎత్తున తరలివెళ్లారు. చంద్రబాబునాయుడు నాయకత్వం వర్ధిల్లాలి, తెలుగు దేశం జిందాబాద్ అంటూ నినదిస్తూ నారా లోకేష్, పాశిం సునీల్ కుమార్ నాయకత్వాన్ని బలపరుస్తూ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.





# మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రణాళిక సిద్ధం చేయండి

## - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** జూన్ నెలలో జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమానికి సంబంధించి అటవీ,డ్వామా,వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయ చేసుకొని ప్రణాళికలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్ నందు డి ఎఫ్ ఓ.భరణి,సామాజిక అటవీ శాఖ అధికారి జ్ఞాన ప్రకాష్, డ్వామా పి.డి. రవికుమార్,జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ తో కలసి 2025 జూన్,జులై నెలలో జిల్లా మొక్కల నాటే కార్యక్రమానికి సంబంధించి డ్వామా,ఏ పి డి లు, వ్యవసాయ శాఖ ఏ డి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెద్ద ఎత్తున పచ్చదనం పెంపొందించుటకు జిల్లాలో జూన్,జులై రెండు నెలలో జిల్లాలోని ప్రభుత్వ భూములోను, రోడ్లు ఇరువైపులా మొక్కలు నాటడానికి అటవీ, డ్వామా,వ్యవసాయ శాఖాల అధికారులు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లా లో ఉన్న నర్సరీల కేంద్రాలను డి ఎఫ్ ఓ. డ్వామా పిడి, ఏ పిడీలు,జిల్లా వ్యవసాయ అధికారి,ఏ డి లు ముందుగా వెళ్లి పరిశీలించాలని ఆదేశించారు. డ్వామా ద్వారా ఏ పిడి లు,ఫెల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు వ్యవసాయ శాఖ ద్వారా ఏడీలు ఏవోలు అగ్రికల్చర్ అసిస్టెంట్లు సమన్వయం చేసుకొని వారి పరిధిలో ఉన్న మండల, గ్రామస్థాయి లో రైతులతో మాట్లాడి వారికి అవసరమైన వివిధ రకాల మొక్కలు పంపిణీకి సంబంధించి వివరాలను సిద్ధం చేయాలన్నారు. మండలా పరిధిలో రెండు, మూడు చోట్ల మొక్కలు పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని,మండల



స్థాయిలో మొక్కలు పంపిణీ కేంద్రాల ప్రాంతాల సమాచారాన్ని రైతులకు ముందుగానే తెలియజేయాలన్నారు.రైతులకు అవసరమైన వివిధ రకాల పండ్ల మొక్కలు పంపిణీ చేయాలన్నారు. డ్వామా,వ్యవసాయ శాఖల ద్వారా మొక్కలు పంపిణీకి అవసరం ఎంత ఉందన్న పూర్తి వివరాలను సామాజిక అటవీ శాఖ అధికారికి అందజేసిన తర్వాత వారు మొక్కలను ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లా అటవీ శాఖ ద్వారా నిర్వహిస్తున్న నర్సరీల కేంద్రాల ఉన్న ప్రాంతాల వివరాలను డ్వామా,వ్యవసాయ శాఖల అధికారులకు తెలియజేయాలని సామాజిక అటవీ శాఖ అధికారికి చూచించారు. ఉపాధి పథకం ద్వారా ప్రభుత్వ భూముల్లో ను, రోడ్లుకు ఇరువైపులా మొక్కలు నాటడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబందించిన అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా నుండి ఏ పిడి లు,వ్యవసాయ శాఖ నుండి ఏ డి లు తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలపై గజరాజుల దాడులు

**చౌడేపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** పంట పొలాలపై గజరాజులు దాడులు చేసి రైతులకు తీరని నష్టం కలిగించాయి. మండలంలోని మధురమల అటవీ శివారు ప్రాంతంలో గల పొలాల్లోకి బుధవారం రాత్రి దాదాపు 13 ఏనుగులు చొరపడ్డాయి. బాలసముద్రం రమణకు చెందిన మామిడి తోటలోని చెట్లను కాయలను ధ్వంసం చేశాయి. ముదిరెడ్డిపల్లి మల్లభూషణ్ రెడ్డి టమోటా పంట మరియు రాతి కూసాలు ధ్వంసం చేశాయి. వెంకటరమణ గుడిసెను కూల్చి వేశాయి. అంతేకాకుండా మాదిరాజు వెంకటరమణ రాజు పలువురి రైతులకు చెందిన మామిడి తోటలు పరికరాలు ధ్వంసం చేశాయి. 13 ఏనుగులు మోదరిమల అడవి ప్రాంతంలోని సంచరిస్తున్నాయి. దీంతో రైతులు భయభ్రాంతులకు లోనవుతున్నారు. ఇప్పటివరకు ఏనుగుల దాడుల్లో లక్షల రూపాయలు పోగొట్టుకున్నామని పంటలు చేతికంది సమయంలో గజరాజు లు ధ్వంసం చేస్తున్నాయని వారు వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి ఏనుగుల పారి నుంచి రక్షించాలని రైతుల కోరుతున్నారు. ఇందులో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కిరణ్ కుమార్ ఉదయం రైతులను కలిసి స్పందించడం జరిగింది.



## చిన్నారులపై హత్యాచారాలు

# సభ్యసమాజం తలదించుకునేలా ఉంది

## - ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

**తిరుపతిపొలిటికల్, మేజర్‌న్యూస్:** చిన్నారులపై హత్యాచారాలు సభ్యసమాజం తలదించుకునేలా ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసలు అన్నారు. రాష్ట్రంలో మైనర్లపై అత్యాచారానికి పాల్పడే వారికి పడే శిక్ష దేశంలో చర్చకు దారితీసేలా ఉండాలని ఆయన తన నివాసంలో జరిగిన మీడియా సమావేశంలో చెప్పారు. నాలుగు రోజుల కిందట కడప జిల్లా కందులదిన్నెలో మూడేళ్ళ చిన్నారిపై సొంత బంధువే హత్యాచారానికి పాల్పడటం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను కలిచివేసిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. 2018లో జమ్మూ-కాశ్మీర్ లోని కతువాలో అసిపా భానుపై జరిగిన హత్యాచారం చివరిది కావాలని పవన్ కళ్యాన్ ఆకాంక్షించినా నేటికి హత్యాచారాలు జరుగుతుండటం కలిచి వేస్తోందని ఆయన చెప్పారు. పోలీసులు, న్యాయవ్యవస్థ కఠినంగా వ్యవహరించి భవిష్యత్‌లో హత్యాచారాలకు పాల్పడాలంటేనే వణుకు పుట్టేలా శిక్షలు పడేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, అనీల్ రాయల్, బాలిశెట్టి కిషోర్, పగడాల మురళీ, మునస్వామి తదితరలు పాల్గొన్నారు.

# కలినరీ ఇన్స్టిట్యూట్‌ను సందర్శించిన కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్

**రేణిగుంట, మేజర్ న్యూస్:** భారతీయ పాక శాస్త్ర విద్యాసంస్థ ను సందర్శించిన తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ గురువారం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ఉన్న భారతీయ పాక శాస్త్ర విద్యా సంస్థను దర్శించారు. ఇండియన్ కలినరీ ఇన్స్టి ట్యూట్, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ రీసెట్టిల్మెంట్ (డి.జి.ఆర్) ట్రైనీల అవుట్ గోయింగ్ బ్యాచ్ కోసం నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొనారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటగా డిజిఆర్ శిక్షణార్థులను ఉద్దేశించి ప్రసంగించి, రక్షణ సిబ్బంది అందరికీ అభి నందనలని, హాస్పిటాలిటీ, టూరిజం రంగంలో వారికి గొప్ప రెండవ కెరీర్‌ను కోరుకుంటున్నానన్నారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ రీసెటిల్ మెంట్ (డిజిఆర్) లక్ష్యాలు, లక్ష్యాలకు దోహదపడటానికి ఇండియన్ క్యులినరీ ఇన్‌స్టిట్యూట్ తిరుపతి చేసిన కృషిని కూడా ఆయన ప్రశంసించారు. ఒక మాజీ సైనికుడి కొడుకుగా రక్షణ సిబ్బందికి తన కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. అనంతరం ఇండియన్ కలినరీ ఇన్స్టిట్యూట్ సందర్శన లో భాగంగా సందర్భంగా, కలెక్టర్ అన్ని వంటశాలలు / ప్రయోగశాలలను సందర్శించి, ఇన్స్టిట్యూట్ ఆవరణంలో ఒక మొక్కను




నాటారు. ఈ కార్యక్రమంలో, సిబ్బంది డాక్టర్ ఎం. తిరులోగచందర్, డాక్టర్ లోష్టే దౌలత్రావు, చల్లేశ్వర్ రావు, విష్ణు ప్రియా దేవి, నిర్మల్ శర్మ, మధుసూధన రాజు, ఇండియన్ కలినరీ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో భారతీయ పాక శాస్త్ర విద్యాసంస్థ సిబ్బంది విలేజ్ రెవెన్యూ అధికారి నళినీ సిబ్బంది పాల్గొన్నారు.

# మహానాడుకు తరలిన తెలుగు తమ్ముళ్లు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కడప గడపలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పసుపు పండగ మహానాడు కార్యక్రమానికి చిత్తూరు నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు భారీగా తరలి వెళ్లారు. చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో.. గురువారం ఉదయం చిత్తూరు అర్బన్, చిత్తూరు రూరల్, గుడిపాల మండలం నుంచి వేలాదిమంది నాయకులు, కార్యకర్తలు బస్సులు, కార్లలో మహానాడుకు తరలి వెళ్లారు. చిత్తూర్ అర్బన్, చిత్తూర్ రూరల్ సంబంధించి నాయకులు కార్యకర్తలు అంతా కలిసి పీవీకేఎన్ కళాశాల మైదానం నుండి బయలుదేరారు. చిత్తూరు అర్బన్ అర్బన్ నుండి 60 బస్సులు, 110 కార్లు, చిత్తూరు రూరల్ నుండి 7 బస్సులు, 15 కార్లు గుడిపాల మండలం నుండి 11 బస్సులు, 35 కార్లలో నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. ఎమ్మెల్యే తండ్రి, జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, గుడిపాల మండల తెదేపా అధ్యక్షుడు సుబ్బానాయుడు ఇతర సీనియర్



నాయకులు వాహనాలను జండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమం లో బాలాజీ నాయుడు, హేమాద్రి నాయుడు, మధు నాయుడు, అనిల్, మోహన్ రాజ్, శశికర్ బాబు, జగదీశ్వర్ నాయుడు, మేసక్, శ్యామ్, రఘు, మండల, క్లస్టర్, డివిజన్ ఇన్చార్జులు, అనుబంధ కమిటీల సభ్యులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహానాడు చరిత్రలో నిలిచిపోతుంది

## - తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ దార అంకయ్య



**ఓజిలి, మేజర్‌న్యూస్:** కడపలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న 43వ మహానాడుకు చరిత్రలో ఒక మైలు రాయిగా నిలిచిపోతుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య పేర్కొన్నారు.గురువారం ఓజిలి మండలంలోని కురుగొండ గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో తెలుగుదేశంపార్టీ శ్రేణులు తరలి వెళ్లారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ దార అంకయ్య ఆధ్వర్యంలో బస్సుల్లో, పలుకారులను తెలుగుదేశం పార్టీ శ్రేణులు వందలాదిగా బయలుదేరారు. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ దార అంకయ్య ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పర్యవేక్షణలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని పేర్కొన్నారు.పేదవాడికి పట్టెడన్నం, ఆత్మ గౌరవం, ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా ఎన్టీఆర్ ఏ ఆశయాలతో పార్టీని ప్రారంభించారో, వాటినే ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు తీసుకుని వెళ్తున్నారని తెలిపారు. కడప గడ్డపై ఈ మహానాడు చూస్తుంటే ఎన్నికలు అయ్యి ఏడాదైనా కార్యకర్తల్లో ఆ కసి, ఉత్సాహం, ఉద్వేగం ఏమాత్రం తగ్గలేదని అన్నట్లుగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ మహానాడు కార్యక్రమం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని సీఎం నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా అభివృద్ధి చేస్తారని ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రజా దర్బార్ రద్దు

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే "ప్రజా దర్బార్ లో కార్యక్రమం అనివార్య కారణాల వల్ల నేడు నిర్వహించలేదని ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమం వచ్చేవారం నుంచి యథావిధిగా కొనసాగుతుందన్నారు. చిత్తూరు నియోజకవర్గ ప్రజలు పై విషయాన్ని గమనించాలని కోరారు.

### నేడు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా స్థాయి మెగా యోగా కాంపెయిన్

యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 30న చిత్తూరు ప్రశాంత్ నగర్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు జిల్లా స్థాయి మెగా యోగా కాంపెయిన్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మెగా యోగ కాంపెయిన్ ఉ. 6:30 గంటల నుండి ఉ.8:00 గంటల వరకు జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు వారి సిబ్బంది పాల్గొనవలసిందిగా తెలిపారు.

# రిలాక్స్ వెల్ మాట్రిసెస్ పరిశ్రమ యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా, తిరుపతి గ్రామీణ మండలములో గాంధీ పురం గ్రామ పంచాయతీ పరిధిలో హైవేపై నున్న %వీ/о. =వశ్రీఖఇఁషవశ్రీశ్రీ వీఫ్‌తీవంంవం% (రిలాక్స్ వెల్ మాట్రిసెస్) వారు నిబంధనలకు విరుద్ధముగా, సదరు కంపెనీ వ్యర్థములను రోడ్డు ప్రక్కన వేసి కాల్చడాన్ని జిల్లా కలెక్టరు డా. వెంకటేశ్వర్ ఎస్ గురువారము ఉదయం గమనించి పరిశ్రమ యజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేసి, మంటలను ఆర్పించి, జరిమానాకు పంచాయితీ అధికారులను ఆదేశించారు.వ్యర్ధాలను కాల్చడము ద్వారా వెలువడే పొగతో ప్రజలకు అనారోగ్య సమస్యలు ఏర్పడుతాయి. కాబట్టి నిబంధనలకు విరుద్ధముగా ప్రవర్తించిన సదరు యాజమాన్యులపై కఠిన చర్యలు తీసుకొని జరిమానా విధించమని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించడం జరిగినది.రోడ్ల ప్రక్కన నిబంధనలకు విరుద్ధముగా చెత్తవేయడము, కాల్చడము నేరము, ఇక మీదట ఇటువంటి చర్యలు పాల్పడిన వారికి పంచాయతీ రాజ్ చట్టం నందలి సెక్షన్లు 84, 94 మేరకు భారీ జరిమానాలు విధించబడతాయి. సెక్షను 127 మేరకు వ్యాపార లావాదేవీలకు సంబంధించిన లైసెన్సులు రద్దు చేయబడునని కలెక్టర్ హెచ్చరించారు,అదేవిధముగా భారీ భవనాలు, వ్యాపార కట్టడాలు నిర్మించే వారు నిర్మాణ సమయములో వచ్చే వ్యర్థాలను సక్రమముగా అనుమతిని పొందిన ప్రదేశాలలో మాత్రమే పారవేయవలెనని తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో భవన నిర్మాణానికి సంబంధించిన వ్యర్థాలను పడవేసిన వారికి కూడా జరిమానాలు విధించి, భావన నిర్మాణ అనుమతులు రద్దు చేయబడతాయని అన్నారు.

## మానసిక ప్రశాంతత కోసం యోగా



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ఆరోగ్యం , మానసిక ప్రశాంతత కోసం యోగా అందరికీ ఎప్పటికీ అవసరమని యోగా శిక్షణా నిర్వాహకులు మనోజ్ కుమార్ తెలిపారు. పెద్దపంజాణి మండల కేంద్రంలోరెండవ రోజు యోగా శిక్షణా కార్యక్రమాలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. యోగా మాస్టర్ మనోజ్ కుమార్ మరియు శిక్షణ పొందిన ఫిజికల్ డైరెక్టర్స్ హరి, ఉదయ్ కుమార్, కిరణ్ కుమార్, గోపి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.మానసిక శారీరక ఆరోగ్యాల కోసం అందరికీ యోగా అవసరమని, ఇక్కడ శిక్షణ పొందిన సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో గ్రామస్తులకు యోగా పై అవగాహన కల్పించాలని ఎంపీడీవో బాలాజి, పంచాయతీ విస్తరణ అధికారి శారదా దేవి తెలిపారు.పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సచివాలయ స్థాయిలో యోగ అభ్యసనం, అవగాహన కు సంబంధించి అన్ని వయసుల వారికి రకరకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు కూడా వారు తెలిపారు. విద్యార్థులు, యువజనులు,మహిళలు ఈ పోటీల్లో పాల్గొనాలని గెలుపొందిన వారిని మండల స్థాయి,జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయబడతారని పేర్కొన్నారు.

కర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు




**బంగారుపాలెం మేజర్‌న్యూస్:** బంగారుపాళ్యం లోని వెలుగు కార్యాలయంలో గురువారం ఆర్థిక అక్షరాస్యత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఖాతా తెరవడం, ఖాతా నామినేషన్, సామాజిక భద్రతా పథకాలు అయినటువంటి ప్రధాన మంత్రి జీవనజ్యోతి బీమా యోజన,ప్రధానమంత్రి సురక్ష బీమాయోజన,అటల్ పెన్షన్ యోజన,డిజిటల్ చెల్లింపులు,సైబర్ క్రైమ్ వంటి వాటి గురించి మహిళలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్బిఐ ఎఫ్ ఐ అధికారి రోహిత్ అగర్వాల్,చిత్తూరు డివిజనల్ ఎల్ బి ఎం హరీష్, చిత్తూరు రీజనల్ మేనేజర్ జి.విష్ణుచరన్,బంగారుపాళ్యం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ వై.యోగేంద్ర కుమార్,ఎఫ్ ఎల్ సి నుండి నాగరాజు,యుగంధర్, వెలుగు ఎపిఎం రవి,సిసి లు ప్రభావతి,సుధాకర్,హైమ,సంఘమిత్ర గులాబ్ జాన్,మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ చెంగాళ్ళమ్మను దర్శించుకున్న హైకోర్టు, ప్రధాన కార్యదర్శి



**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** పట్టణ ప్రాంతం లోని కాళంగి నది ఒడ్డున వెలసి ఉన్న ఆంధ్రా, తమిళ నాడు, రాష్ట్రాల భక్తుల ఆరాధ దైవం శ్రీ చెం గాళ్ళమ్మ పరమేశ్వరిని దర్శించు కునేందుకు ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ప్రధాన కార్యదర్శి యస్. శ్రీనివాస్ గురువారం ఆలయానికి విచ్చేశారు. వీరికి ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వాహణాధికారి బి. ప్రసన్న లక్ష్మి, ఆలయమర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల చే ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారి తీర్ధ ప్రసాదాలను అంద జేశారు.

## వియ్యం పల్లిలో వీధి లైట్లు ఏర్పాటు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం వియ్యంపల్లిలో స్ట్రీట్ లైట్‌లు మరమ్మతులు చేసి కొత్త లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలుగుదేశం నేత కూలి సన్నీ డియల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అదేశాలు మేరకు పట్టణ అధ్యక్షులు విజయకుమార్ సూచన మేరకు వియ్యంపల్లి 1 వార్డ్ ఇంచార్జి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ సిబ్బంది బలరాం. దేశయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

# సనాతన ధర్మాన్ని విస్తృతంగా క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలి

### - టిటిడి ఈఓ జె శ్యామల రావు
### -ప్రత్యేక యూ ట్యూబ్ చానెల్ లో ఒకే చోట అన్నమయ్య సంకీర్తనలు



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** సనాతన ధర్మాన్ని విస్తృతంగా క్షేత్రస్థాయికి తీసుకెళ్లేలా ప్రణాళికలు తయారు చేయాలని టిటిడి ఈవో జే శ్యామల రావు ఆదేశించారు. తిరుపతి శ్రీ పద్మావతీ గెస్ట్ హౌస్ లోని సమావేశ మందిరంలో హెచ్ డి పిపి, శ్రీనివాస కల్యాణం ప్రాజెక్ట్, అన్నమాచార్య ప్రాజెక్ట్, శ్రీ వేంకటేశ్వర రికార్డింగ్ ప్రాజెక్ట్, పబ్లికేషన్, పురాణ ఇతిహాస ప్రాజెక్ట్, దాస సాహిత్య ప్రాజెక్ట్, ఎపిక్ స్టడీస్, తదితర ప్రాజెక్ట్ అధికారులతో గురువారం టిటిడి ఈవో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని, భగవద్గీత సారాంశాన్ని పిల్లలు, యువతకు అర్థవంతంగా, సరళంగా ఉండేలా అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. భగవద్గీతలోని ముఖ్యమైన ఘట్టాలను సరళతరంగా, సులంభగా ఉండేలా కార్టూన్, వీడియోల రూపంలో అందిస్తే మంచి ఫలితాలు వస్తాయన్నారు. హిందూ ధర్మం విశిష్టత, ధార్మిక, ఆధ్యాత్మిక,మానవీయత, నైతిక విలువల గురించి యువతకు తెలియజెప్పేలా కార్యక్రమాలు రూపొందించాలన్నారు. మత మార్పిడులకు అడ్డుకట్ట వేసేలా ధార్మిక కార్యక్రమాలను తయారు చేయాలని సూచించారు. విద్యార్థులలో దైవభక్తి, నైతిక విలువలు, క్రమశిక్షణ, ఉమ్మడి కుటుంబవ్యవస్థ తదితర అంశాలపై యువతకు శిక్షణ ఇచ్చేలా ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలన్నారు.భజన మందిరాలు ఇప్పటి వరకు ఎన్ని పూర్తి అయ్యాయి, చివరి దశలో ఎన్ని ఉన్నాయో సమగ్ర నివేదిక అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. హిందూ ధార్మిక ప్రచార పరిషత్ ద్వారా ఇప్పటి వరకు అమలు చేసిన కార్యక్రమాలను సమీక్షించుకుని మరింత నాణ్యంగా, అందరికీ అందుబాటులో ఉండే విధంగా, ప్రణాళికా బద్ధంగా కార్యక్రమాలను అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. ధార్మిక కార్యక్రమాల నిర్వాహకులను ఒకే వేదిక మీదకు తీసుకువచ్చేలా ఇప్పటి నుంచే సంబంధిత ప్రతినిధులతో మాట్లాడాలని కోరారు. పచ్చదనాన్ని మరింత పెంచేలా శ్రీవారి దర్శనార్థం వచ్చి తిరిగి వెళ్లే భక్తుల ద్వారా గ్రీనరీని ప్రోత్సహించే విధంగా 'శ్రీవారి వన నిధి' ద్వారా ఒక మొక్కను ఇచ్చే అంశాన్ని పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం, డిపిపి సెక్రటరీ శ్రీరామ్ రఘునాథ్, ప్రత్యేక అధికారి రాజగోపాల్, అడిషనల్ సెక్రటరీ రామ్ గోపాల్, అన్నమాచార్య ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి మేడసాని మోహన్, డైరెక్టర్ లత, దాస సాహిత్య ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్ బీఆర్ రామానందతీర్థాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# నడవలూరులో గంగమ్మ జాతరకు సారె సమర్పణ

### -భూమనతో కలిసి సారె ఇచ్చిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని నడవలూరు గ్రామంలో జరిగే గంగమ్మ జాతరకు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి సారె సమర్పించారు. అలాగే తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నుంచి వెళ్లిన సారెను చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆయనతో కలసి సమర్పించారు. గురువారం గంగమ్మ జాతరకు సారె తీసుకు వెళ్లి గ్రామంలో జాతర నిర్వాహకులకు అందజేశారు. గ్రామం లోకి వచ్చిన భూమన, చెవిరెడ్డి సారెలకు మహిళలు కర్పూర హారతులు ఇచ్చి సాదర ఆహ్వానం పలికారు. అనంతరం నడివీధి గంగమ్మకు సారె సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఏవి బ్రహ్మనందరెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు ఢిల్లీ రాణి, నడవలూరు సర్పంచ్ గణపతి రెడ్డి, నడవలూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యోగానంద రెడ్డి, సతీష్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి,ఇరగం రెడ్డి, భాస్కర్ యాదవ్, భాస్కర్ రెడ్డి, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కుబడిగా మండల సర్వసభ సమావేశం



**పెనుమూరు, మేజర్ న్యూస్:** 90 రోజు ఒక్కసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం అధికారులు ప్రజాప్రతినిధులు మొక్కుబడిగా మం డల సర్వసభ సమావేశాన్ని గురువారం సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. మండల ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల అభివృద్ధికి ప్రతి ఒక్క అధికారి ప్రజాప్రతినిధులు సహకారంతోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆమె సూచించారు. ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా యోగ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపడుతుందని దీనిలో భాగంగా వచ్చే నెల రెండో తేదీన స్థానిక పులి గుండు దేవస్థానం వద్ద పెద్ద ఎత్తున యోగ ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం తాసిల్దార్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ జూన్ ఒకటో తేదీ నుండి మండల ప్రజలు ఒకటో తేదీ నుండి ఎలక్షన్ డీలర్ దుకాణాల వద్ద నిత్యసరుకులను అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దొరస్వామి యాదవ్, విద్యుత్ శాఖ ఏఈ తులసి ప్రసాద్, ఆర్డబ్ల్యూ చేయ రమేష్ బాబు, అంగన్వాడి సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, మండల విద్యాశాఖ అధికారి రాజేంద్రన్, భాస్కర్ నాయుడు, తదితర శాఖ అధికారులు, సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా మహానాడుకు తరలి వెళ్లిన టిడిపి నేతలు



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** కడప లో జరుగుతున్న మహానాడుకు సూళూరుపేట నియోజకవర్గం ఓజిలి మండలం నుంచి నాయకు లు, కార్యకర్తలు బుధవారం తరలి వెళ్లారు. ఓజిలి, కురుగొండ, పున్నేపల్లి, పెదపరియ, వెంకట రెడ్డి పాళెం తదితర గ్రామాలకు చెందిన కార్యకర్తలతో తెలుగుదేశం పార్టీ నాయకులు మండల కన్వీనర్ విజయ కుమార్ నాయుడు, కంకణాల సత్య వరప్రసాద్ నాయుడు, బిసి నాయకులు పాడి వెంకట సుబ్బయ్య, డాక్టర్ దారా అంకయ్య, అనుబోలు రవిందర్ రెడ్డి, దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, సుబ్రమణ్యం రాజు తదితర నాయకులు కలిసి కార్లు, బస్సులలో మహానాడుకు బయలుదేరారు. మహానాడు ముగింపు వేడుక సందర్భంగా ఓజిలి మండలం నుంచి భారీగా శ్రేణులు బయలుదేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం మహానాడు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ మహానాడు పండుగలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందని వ్యక్తం చేశారు. మహానాడుకు తరలిన వారిలో బిసి ప్రధాన కార్యదర్శి చేనీ వెంకటేష్, రఫీ, రవీందర్ రెడ్డి, ముమ్మడి సుధాకర్, కోటేశ్వరరావు యాదవ్, అట్ల మల్లికార్జున్ యాదవ్, జయ చంద్ర రెడ్డి, సూరి రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో తిరుపతి బైపాస్ ఎన్‌హెచ్-205పై నిర్మించబడిన అదనపు 3-లేన్ రోడ్డు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి బైపాస్‌లో ఎన్‌హెచ్ 205 పై అదనపు 3-లేన్ రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసింది. తద్వారా చెన్నై-తిరుపతి, నాయుడుపేట-చిత్తూరు విభాగాల మధ్య అనుసంధానం మెరుగుపడింది. జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ అధికారులు, రైల్వే అధికారులు, తదితరులతో సమర్థమైన అనుసరింపుల ఫలితంగా సదరు పనులు పూర్తి అయ్యాయి. తిరుపతి జాతీయ రహదారి 205పై కిలోమీటర్ 293/155 వద్ద, పూడి రేణిగుంట స్టేషన్ల మధ్య రైల్వే లైన్‌ను దాటే అదనపు 3-లేన్ రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయ్యినట్లు ప్రకటించడానికి ఎన్‌హెఐ సంతోషిస్తోంది. ఈ కొత్తగా నిర్మించిన బ్రిడ్జి, రేణిగుంట-చెన్నై విభాగాన్ని కిలోమీటర్ 132/16-18 వద్ద అనుసంధానిస్తుంది



ఇప్పుడు వాహనాల ట్రాఫిక్‌కు తెరవబడింది, ఇది ప్రాంతీయ మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే గొప్ప మైలురాయిని సూచిస్తుంది. చెన్నై-తిరుపతి నాయుడుపేట-చిత్తూరు రోడ్డు విభాగాలు అనేక సంవత్సరాలుగా ట్రాఫిక్ జాం సమస్యతో సతమతం అయ్యాయి. ఎందుకంటే తిరుపతి బైపాస్‌పై కేవలం ఒకే 2-లేన్ ఇరుకగా ఉన్నది. ఇది పెరుగుతున్న ట్రాఫిక్‌ను నిర్వహించడానికి అనవసరం. రేణిగుంటలో ఉన్న 2-లేన్ రోజుకు సుమారు 30,000 ప్యాసెంజర్ కార్ యూనిట్స్‌కు సేవలందిస్తున్నది. ఇది చెన్నై-తిరుపతి నాయుడుపేట-చిత్తూరు ట్రాఫిక్‌తో పాటు తిరుపతి స్థానిక ట్రాఫిక్‌కు పెద్ద సవాలుగా మారింది. 2010లో మరో వైపు 3-లేన్ నిర్మాణం ప్రారంభించడంతో పాటు, ఈ ప్రాజెక్టు ఆలస్యాలను ఎదుర్కొంది మొదటి కాంట్రాక్టర్ ద్వారా పూర్తి చేయబడలేదు. అయితే, ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరచడానికి ఉన్న తక్షణ అవసరాన్ని గుర్తించిన 2023లో మరోసారి కాంట్రాక్ట్‌ను మంజూరు చేసింది, ప్రాజెక్ట్ పూర్తి కావడానికి జిల్లా కలెక్టర్, రైల్వే అధికారులతో తీవ్ర అనుసరింపుల అనంతరం ఈ మౌలిక సదుపాయం అభివృద్ధి చెన్నై-తిరుపతి రోడ్డు పై ట్రాఫిక్ మెరుగుపరచడానికి చాలా సహాయపడుతోంది, ఇది తమిళనాడు రాజధాని చెన్నైని, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్ర మైన తిరుపతిని అనుసంధానించే ప్రధాన రవాణా రాహదారి.కొత్తగా పూర్తి అయిన 3-లేన్ ఈ వేగంగా, ఫ్రీ-ఫ్లో రవాణాను నిర్ధారించే ఈ హైవే విభాగంపై ట్రాఫిక్ జామ్‌లను ఎక్కువగా తొలగించడానికి, ప్రయాణికులకు, సరుకు రవాణాకు సజావుగా వేగవంతమైన, సమర్థమైన మార్గాన్ని అందిస్తుంది.

# జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మూడు నెలల పొడిగింపు

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మూడు నెలలు పాటు జూన్ 1, 2025 నుండి ఆగస్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా గురువారం ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, ప్రస్తుతం మే 31, 2025 నాటికి అక్రిడిటేషన్ కార్డులు కలిగి పనిచేయుచున్న పాత్రికేయులకు మాత్రమే జూన్ 01, 2025 నుండి ఆగస్టు 31, 2025 వరకు అక్రిడేషన్ పొడిగింపు సౌకర్యం కొనసాగుతుందని జిల్లా కలెక్టర్, డిఎంఎసి చైర్మన్ సుమిత్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.



# ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

(మొదటిపేజీ తరువాయి)

పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీ గడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను సర్వదర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మునికృష్ణారెడ్డి, ప్రధాన అర్చకులు ఏపీ శ్రీనివాస దీక్షితులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ పాల్గొన్నారు.







# తిరుపతిని కబళిస్తున్న ప్లాస్టిక్ భూతం

(మొదటిపేజీ తరువాయి)

ఆకస్మిక దాడులు చేస్తూ ప్లాస్టిక్ విక్రయించే వారిపై భారీగా జరిమానాలు విధించే వారు. కొంత కాలానికి అధికారులు మిన్నకుండిపోవడంతో మళ్లీ కొందరు ప్లాస్టిక్ విక్రయాలను మొదలు పెట్టారు. హ్యాండ్లింగ్ ప్లాస్టిక్ కవర్స్ వేస్ట్‌మేనేజ్మెంట్ 2011 నిబంధనల ప్రకారం మండల పంచాయతీ కార్యదర్శులు వ్యాపార దుకాణాలు, మార్కెట్ తదితర ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేసి 40 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తుంటే చర్యలు తీసుకోవాలి. అక్కడి కక్కడే వాటిని వినియోగిస్తున్న వారిపై జరిమానాలు విధించి వాటిని స్వాధీనం చేసుకొని నాశనం చేయాలి. అయితే ఆ నిబంధనలు పటిష్టంగా అమలు కావడం లేదు. విచ్చలవిడిగా వాటి వినియోగమే కాదు. రీసైక్లింగ్ కూడా జరుగలేదు. వీటి వినియోగం పర్యావరణానికి చాలా ప్రమా దకరమని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నప్పటికీ





లోపంతో ప్రజలు వీటిని యథేచ్ఛగా వినియోగిస్తున్నారు.

**అధికారులు ఉదాసీనతే కారణం...** ఈ మధ్యనే మళ్లీ ప్లాస్టిక్ కవర్లపై నిషేధం విధిస్తూ మునిసిపల్ శాఖ చర్యలు చేపట్టింది. అయినా నగరంలో ఏ దుకాణంలో చూసినా ఏ హెూటల్లో చూసినా, ఏ చెత్త - కుప్ప, మురుగుకాలువను చూసినా ప్లాస్టిక్ కవర్లే దర్శనమిస్తున్నాయి. కొందరు వ్యాపారులు కవర్లు లేవంటున్నారు. వినియోగదారులు వస్తువులు వదిలి వెళ్లిపోతుంటే కవరు ఇస్తున్నారు. కవర్లు లేకపోతే తమకు వ్యాపారం జరగడంలేదని, విని యోగదారులు ఏ విధమైన సంచులు తీసుకురాకుండా వచ్చి వెళ్లిపోతున్నారని వ్యాపారులు చెబుతున్నారు. గతంలో చెత్తలో కేవలం ఐదు శాతం కంటే తక్కువ ప్లాస్టిక్ కవర్లు కనిపిస్తుంటే ఆరు నెలలుగా 30 నుంచి 40 శాతం వరకూ ఇవే ఉంటున్నాయి. ఏ చెత్తకుప్ప చూసినా, మురుగు కాలువను చూసినా ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి కన్పిస్తున్నాయి. ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై అధికారులు కఠినంగా వ్యవ హరించకపోవడం వల్లే నిషేధం అమలు కావడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా తిరుపతి నగరపాలక అధికారులు ప్లాస్టిక్ నిషేధాన్ని పటిష్టంగా అమలు చేయాలని పట్టణం లోని ప్రజలు కోరుతున్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలు పర్యావరణంలోకి ప్రవేశించి పర్యావరణ వ్యవస్థ అంతటా సమస్యలను కలిగిస్తాయి ప్లాస్టిక్ వస్తువులు పర్యావరణంలోకి విషపూరిత రసాయనాలను విడుదల చేస్తాయి జీవులకు భౌతిక, రసాయన హానిజీవసంబంధమైన నష్టాన్ని కలిగిస్తాయి. ప్లాస్టిక్‌ను తీసుకోవడం వల్ల పేగుల్లో అడ్డంకులు ఏర్పడి జంతువులు చనిపోవడమే కాకుండా, ఆహార గొలుసులో కూడా ప్రయాణించి మానవుల ను ప్రభావితం చేస్తాయి.

### పైసలిస్తే ప్లాస్టిక్ కవర్లు అమ్ముకోవచ్చు

తిరుపతి పట్టణంలోని పలు దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లు అమ్ముతున్న దుకాణ దారులను చూసి కూడా మున్సిపల్ అధికారులు చూసి చూడనట్టు చేతులు దులుపుకుంటూ పోతున్నారు మున్సిపల్ సిబ్బంది వెళ్ళినప్పుడు వాళ్ళ చేతుల్లో ఎంతో కొంత అమౌంట్‌ను ముఠ చెప్పడంతో సర్లే వాడుకోమని చెప్పడంతో ప్లాస్టిక్ కవర్ల వ్యాపారం నిరభ్యంతరంగా అమ్మకాలు జరుగుతున్నాయి.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116